# వికేంద్రీకరణ మంత్రం

- నగరంపై ఒత్తిడి తగ్గించే యత్నం
- శివారు పట్టణాల అభివృద్ధి
- ముసాయిదా మాస్టర్ ప్లాన్ ప్రణాళికలివి

హైదరాబాద్: నగర జనాభా కోటికి చేరింది. రోజుకు ఆరు లక్షల మంది నగరానికి వస్తూవెళుతుంటారు. ఇందులో సింహభాగం శివారుప్రాంతాల నుంచే. అభివృద్ధి అంతా ఒకేచోట కేంద్రీకృతమై ఉండటం వల్ల నగరంపై కలుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకు మహానగరాభివద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ప్రణాళికలు రూపొందిస్తోంది. నడిబొడ్డుకే పరిమితం కాకుండా.. కొత్త ప్రాంతాలూ అభివృద్ధి చెందేలా కసరత్తు చేస్తోంది. నివాసం, వాణిజ్యం, వినోదం.. బహుళ రంగాల్లో నగరానికి చుట్టూఉన్న ముఖ్య ప్రాంతాల సమగ్రాభివృద్ధికి బాటలువేసే అంశాలపై దృష్టి పెట్టింది. విస్తరించిన ప్రాంత ముసాయిదా మాస్టర్‌ప్లాన్‌లో వీటిని చేరుస్తోంది. దీని వల్ల భువనగిరి, షాద్‌నగర్ వంటి పట్టణాలతో

మిగతా 4లో